



# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

ఆదివారం 22 సెప్టెంబర్ 2024

6 పేజీలు






## దుర్గగుడిలో..అర్చకుల

# గోల్మాల్ గోవిందా..!

ఎండోమెంట్ శాఖ పరిధిలో దుర్గగుడి ఉన్నట్టా లేనట్టా..?

ఎపిసోడ్ 4

గత సంవత్సరం 2023 దేవీ నవరాత్రులలో నుదురుపాటి. కార్తీక్ అనే అర్చకుడు విజయవాడ నగర వ్యాపారి నందకిషోర్ ని అమ్మవారి గర్భగుడిలోకి తీసుకు వెళ్లడం ఒక అపచారం. అయితే అదే కాకుండా ఎన్ కార్తిక్ అనే శివార్చకుడు అమ్మవారి గర్భగుడిలో విధులు నిర్వహించకూడదని అగమశాస్త్రంలో ఉన్నా కూడా ఆ నిబంధనలను పక్కనపెట్టి అమ్మవారి గుడిలో విధులు నిర్వహించడం పై మనం దినపత్రిక కథనాలు ప్రచురించింది.



**విజయవాడ, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** దుర్గగుడి లో వైదిక కమిటీ సభ్యులు కొంతమంది మనం ప్రతినిధితో మా పై అధికారులు స్పందించారని పేర్కొనడం గమనార్హం. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ మనం దినపత్రిక లో ప్రచురితమైన వార్తకు స్పందించి ఎన్. కార్తీక్ అనే అర్చకుడిని అమ్మవారి గర్భగుడిలో విధులు చేయకూడదని ఆదేశాలు ఇచ్చారని సదరు వైదిక కమిటీ సభ్యులు చెప్పటం కొామెరుపు. అలాగే కమిటీ సభ్యులు దేవి నవరాత్రులు వస్తున్నాయి కాబట్టి వైదిక కమిటీ వారు ఈ ఎన్. కార్తిక్ పైన అధికారులు చర్యలు తీసుకున్నారని సదరు వైదిక కమిటీ సభ్యులు చెప్పడంతో మనం ప్రతినిధి పరిగణలోకి తీసుకొని వార్తను ఆపడం జరిగింది. వార్తను ఆపిన రెండు రోజుల తర్వాత మనం ప్రతినిధి దేవాలయానికి దర్శనానికి వెళ్ళగా ఎన్. కార్తీక్ అనే అర్చకుడు మళ్ళీ గర్భగుడిలో విధులు నిర్వహించడం చూసి అక్కడ ఉన్న మిగిలిన అర్చకులతో ఎన్.కార్తీక్ అనే అర్చకుడు గర్భగుడిలో విధులు చేయడం ఆపారని తెలిపారు కదా మళ్లీ గర్భగుడిలో విధులు ఎందుకు నిర్వహిస్తున్నాడు అని అడగగా కోటా ప్రసాద్ అనే అర్చకుడు ఊర్లో లేరు కాబట్టి గర్భగుడిలోనే విధులు చేస్తున్నాడు అని చెప్పటం జరిగింది. ఇదిలా ఉండగా ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాలు పరిగణలోకి (మిగతా 2లో..



వంద రోజుల పాలనాపరంగా..

## వేయి అడుగులు

# ముందుకు వేశాం

- దీపావళి పండుగ కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండరు పథకం.
- సాక్షి పేపర్ చదివినా, ఆ టీవీ చూసిన ఆరోగ్యానికి హానికరం
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు, సెప్టెంబర్ 21, మనం ప్రతినిధి :** శనివారం పాలకొల్లు నియోజకవర్గంలో ఇది మంచి ప్రభుత్వం అంటూ వేలాదిమంది రైతులు 100 మీటర్ల పచ్చని జెండాతో జరిపిన భారీ ర్యాలీలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. పాలకొల్లు మండలం పూలపల్లి రంగరాజు రైసు మిల్లు నుంచి భగేశ్వరం వరకు జరిగిన (మిగతా 2లో..

కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించడం "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.



## 100 రోజుల మంచి ప్రభుత్వం

### కలెక్టర్ నాగరాణి

**నరసాపురం, సెప్టెంబర్ 21,మనం న్యూస్ :** శనివారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అధికారులతో కలిసి పాల్గొని, కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయలకు పెంపు చేయడంతో పాటు, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల రూపాయలు లబ్ధిదారులకు అందించిన విషయం కలెక్టర్ వివరించారు. అదేవిధంగా అంగవైకల్యం కలవారికి, బెడ్ రిడెన్ వారికి 15 వేల రూపాయల వరకు పింఛను పెంపు చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి బడుగు బలహీన శ్రామిక వర్గాలకు 5 రూపాయలకే అల్పాహారం, 5 రూపాయలకే భోజనం అందిస్తోందన్నారు. అలాగే ఇటీవల విజయవాడను ముంచెత్తిన వరదలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొని సాధారణ స్థితికి తీసుకురావడం ఒక గొప్ప విషయం అన్నారు. అలాగే జిల్లా ప్రజలు ఉప్పుటేరు, యనమదుర్రు డ్రయిన్ కారణంగా ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందన్నారు. అధికార యంత్రం, ప్రజాప్రతి నిధులు వెంటనే అప్రమత్తమై రైతులు, ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు. నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 100 రోజులపాటు ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. అందరి సహకారంతో నియెజక వర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాల్లో అన్నారు. నియోజవర్గంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. ఇప్పటికే రాష్ట్ర (మిగతా 2లో..

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను

# మర్యాదపూర్వకంగా కలిసిన సామినేని

### జనసేనలో చేరిక 26వ తేదీకి మార్పు



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సామినేని ఉదయభాను తో పాటు వారి సోదరుడు సామినేని రవిచంద్, కుమారుడు సామినేని కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. జనసేనలో చేరిక 26 కి మార్పు జనసేనలో చేరిక ఈనెల 26వ తేదీకి మారినట్లు సామినేని ఉదయభాను తెలిపారు. సామినేని ఉదయభాను ఈనెల 22న జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించిన విషయం విధితమే. కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల ఈనెల 26వ తేదీన గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మంగళగిరిలోని సి కె కన్వెన్షన్ లో గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరను నట్లు సామినేని ఉదయభాను తెలిపారు. కార్యకర్తలు అభిమానులు నేతలు ఈ మార్పును గమనించాలని పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు.

మనం
Follow : @Manamnews
ఆదివారం 22 సెప్టెంబర్ 2024

# వంద రోజుల పాలనాపరంగా వేయి అడుగులు ముందుకు వేశాం

(మొదటిపేజీ తరువాయి)





ర్యాలీలో రైతులు పచ్చని జెండాలు చేతబట్టి దాదాపు మూడు కిలోమీటర్లు పొడవునా నడిచారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల కటౌట్ కు రైతులతో కలిసి మంత్రి రామానాయుడు ధాన్యాభిషేకం జరిపారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ 20 వేల రూపాయలు పెంచి అందజేసే వారమని, గత ప్రభుత్వం 16 వేలు రూపాయలకు తగ్గించి రైతులకు దగా చేశారన్నారు. తిరిగి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక హెక్టారుకు 25 వేల రూపాయలకు పెంచామని మంత్రి అన్నారు. దీపావళి పండుగ కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండరు అందిస్తామని, సూపర్ సిక్స్ పథకాలను దశలవారీగా అమలు చేస్తామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని భయంకర పరిస్థితులను చక్కదిద్దుతూ అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు కావొస్తోందని, పాలనాపరంగా వెయ్యి అడుగులు ముందుకు వేశామన్నారు.ప్రజల కోసం నిరంతరం పనిచేస్తే పాలన ఎలా ఉంటుందో ఈ వంద రోజులు పాలన ఒక ఉదాహరణ అని మంత్రి పేర్కొన్నారు. యువత గంజాయి మత్తు పదార్థాల భారీన పడుట గత ప్రభుత్వం కారణమన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపి యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం మా ప్రధమ కర్తవ్యం అన్నారు. రానున్న రోజుల్లో యువతకు 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని,డీఎస్సీ నిర్వహణకు 16,347 ఉద్యోగాలతో శ్రీకారం చుట్టామన్నారు.గత వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో పింఛన్ వెయ్యి మాత్రమే పెంచిందని, కాని కూటమి ప్రభుత్వం ఒకేసారి వెయ్యి పెంచి ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలు కలిపి కూడా ఇచ్చామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పింఛన్లు స్వయంగా ఇండ్లకు వెళ్ళి పంపిణీ చేసిన ఘనత భారతదేశంలో మన రాష్ట్రానికే దక్కిందన్నారు. వాలంటీర్లు లేకుండా పింఛన్లు ఇవ్వలేరని ప్రచారం చేశారని, సచివాలయాలు, బ్యాంకులు చుట్టూ వృద్ధులను తిప్పి 35 మంది ప్రాణాలు తీశారంటూ మంత్రి గుర్తు చేసారు. కూటమి ప్రభుత్వం రాగానే వాలంటీర్లు లేకుండానే ప్రభుత్వ యంత్రాంగం సహాయంతో ఒకే రోజులో పింఛన్లు పంపిణీ చేశామని తెలిపారు.ప్రతి నెలా 1 వ తేదీన పేదల సేవలో కార్యక్రమం ద్వారా పింఛన్లు పండుగ వాతావరణంలో పంపిణీ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ఒకటవ తేదీన జీతాలు అందుతున్నాయన్నారు.ల్యాండు టైటిలింగు యాక్ట్ కూడా రద్దు చేశామని, ఇదొక భయంకరమైన చట్టమన్నారు.

స్వంత మనుషుల్ని పెట్టుకుని రికార్డులు అనుకూలంగా వ్రాసుకోవడానికి గత పాలకులు చట్టం తెచ్చుకున్నారని కోర్టుకు కూడా వెళ్లే అవకాశం లేకుండా చట్టం చేశారంటూ మంత్రి విమర్శించారు. ప్రజల ఆస్తులను కాపాడి, ఫోటో లేని రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు, స్వంత ఆస్తుల దస్తావేజులు, పట్టాలు, తదితర ధ్రువపత్రాలను అందిస్తామన్నారు.బ్రిటిష్ పాలకులు అసూయ పడే రీతిలో గత ప్రభుత్వం చట్టాలు చేసిందన్నారు. రాష్ట్ర విభజన కన్నా గత ప్రభుత్వ పాలన జరిగిన నష్టం ఎక్కువ అని, రాష్ట్రం 20 సంవత్సరాల వెనక్కి వెళ్ళింది అన్నారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు రద్దు చేసి పేదల పొట్టగొట్టారని, అందుకే నాలుగవ సంతకంలో భాగంగా 100 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశామని రానున్న రోజుల్లో మరిన్ని అన్నా క్యాంటీన్లు సంఖ్యను పెంచుతామన్నారు.151 సీట్లు వచ్చాయని విర్రవీగిన వాళ్లను ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని అన్నారు.

అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం రైతులకు బకాయిలు రూ 1,670 కోట్లు చెల్లించినట్లు రైతులకు చెల్లించామన్నారు. రాబోయే రోజుల్లో కూడా 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోతే గత ముఖ్యమంత్రి కనీసం అక్కడికి పరిశీలన గాని, పరామర్శించుట గాని చేయలేదన్నారు.పులిచింతల గేటు కొట్టుకుపోతే రెండు సీజన్ల పాటు గేటు ఏర్పాటు చేయలేదని మంత్రి అన్నారు. గుండ్లకమ్మ గేటు, తుంగభద్ర గేటు కొట్టకు పోయాయని సాగుకు నీళ్లు ఇవ్వలేమని అధికారులు ప్రకటించారు కాని ముఖ్యమంత్రి ఆదేశాలతో గేట్ల అమరిక నిపుణులు కన్నయ్య నాయుడుని పంపి గేటు ఏర్పాటు చేసి నీటి వృధాను అడ్డుకున్నామని మంత్రి తెలిపారు.వైసీపీ హయాంలో తిరుమల ప్రసాదంలో నెయ్యికి బదులు నాశిరకం నెయ్యి వాడకం దారుణం అని, గత ఐదేళ్లు నాసిరకంగా మార్చి తిరుమల తిరుపతిని అపవిత్రం చేశారన్నారు. ప్రకృతి విలయం, గత పాలకుల తప్పిదాలు ప్రజలకు శాపంగా మారి పది రోజులు వరదలు వలన చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం పది రోజులు వరద నీటిలో విధులు నిర్వహించి ప్రజలను కాపాడగలిగామన్నారు. విజయవాడ కలెక్టరేటులో ముఖ్యమంత్రి పది రోజులు మకాం వేసి పరిస్థితులు సాధారణ స్థితికి తీసుకువచ్చారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని దీపావళి పండుగ రోజున మొదటి గ్యాస్ అందిస్తామని, ఉచిత బస్, తల్లికి వందనం, ఇచ్చిన హామీలను కూడా అమలు చేస్తామన్నారు. మనపై ప్రజలు పవిత్రమైన బాధ్యత పెట్టారని ప్రతి అడుగు వారి కోసం వేయాలని తెలిపారు. అనునిత్యం పేదల కోసం పని చేయాలని ఈ వంద రోజుల పాటు ప్రజా ప్రతినిధులు చూపించిన సమన్వయం అమోఘం అన్నారు. ఇది అసాధ్యం అంటున్నవారికి ఎన్డీఏ ప్రభుత్వం సుసాధ్యం చేసి చూపిస్తుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. సాక్షీ పేపర్ చదివినా, టీవి చూసిన ఆరోగ్యానికి, సమాజనికి చేటని రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి చైర్మన్ అంగర రామ్మోహన్, తహశీల్దారు వై.దుర్గా కిషోర్,యంపిడివో సంగాని వెంకటేశ్వర రావు, త్రిశూలపాణి,నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్థి, కోడి విజయ భాస్కర్,మామిడిశెట్టి పెద్దిరాజు,యర్రంశెట్టి పద్మారావు, ధానాని సూర్య ప్రకాశ రావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మహ్మద్ జానీ, పాముల రజనీ కుమార్, చినమిల్లి గణపతి రావు, కడలి గోపాలరావు,పీతల శ్రీనివాసు, యూ ప్రేమ కుమార్, రావూరి అప్పారావు, సమన్వయ కమిటీ సభ్యులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, రైతులు,ప్రజలు, మహిళలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.

# దుర్గగుడిలో గోల్మాల్ గోవిందా ...

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోకుండా కోట ప్రసాద్ చెప్పినదే వేదంగా దుర్గ గుడిలో జరగటం విస్మయానికి గురిచేస్తుంది. ఇంత జరుగుతున్నా గాని ఈవో రామారావు మాత్రం ఏమీ పట్టనట్టు ఉండటం గమనార్హం. అయితే దేవాలయంలో పనిచేసే కొంతమంది శివార్చకులు మనం కూడా కోటా ప్రసాద్ కి కార్తీక్ ఇచ్చినట్టుగా ముడుపులు అందించి గర్భగుడిలో విధులు చేసే విధంగా అడుగుదాం అని చెప్పుకుంటున్నారని సమాచారం. ఒకవేళ మనల్ని గర్భగుడిలో విధులు వేయకపోతే ఆగమ శాస్త్రాలు మన వరకే వర్తిస్తాయా కార్తీక్ కి వర్తించవా అని మిగతా అర్చకులు న్యాయం కోసం ఉన్నత న్యాయస్థానానికి వెళ్లడానికి సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఇది ఇలా ఉంటే ఇంత జరుగుతున్నా ఆలయ ఈవో రామారావు కార్తీక్ పై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. ఈవో కన్నా పైన అధికారి ఎండోమెంట్ కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను ఎందుకు పక్కకు పెట్టారంటూ ప్రశ్నిస్తున్నారు. ఒక వేళ కోట ప్రసాద్ అనుమతి కోసం ఇఒ రామారావు ఎదురుచూస్తున్నారా అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎండోమెంట్ కమిషనర్ తక్షణమే కార్తీక్ పై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# 100 రోజుల మంచి ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ ఏర్పాటు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లింపు తదితర సంక్షేమాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ ఎండి షరీఫ్, సర్పంచి అడ్డాల సూరిబాబు, ఎంపీటీసీ తిరుమాని స్వామి, జడ్పిటిసి గుబ్బల నాగరాజు, గ్రామ ప్రెసిడెంట్ అడ్డాల ఏడుకొండలు, తెలుగుదేశం నాయకులు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు, పాటూరి రామరాజు, కే మునిస్వామి, మాజీ ఎంపీటీసీ కే బాలకృష్ణ, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ అధిగమిస్తే చర్యలు తప్పవు

**గొల్లప్రోలు,** గొల్లప్రోలు పట్టణం కరణంగారి తోటలో. ఓ కళ్యాణ మండపంలో ఇటీవలజన సైనికులు నిర్వహించిన ఆత్మీయ సమావేశం అందరికీ తెలిసిందే వివరాల్లోకి వెళితే జనసేనపార్టీ ఆవిర్భావంనుండి జన సైనికులు పవన్ కళ్యాణ్ ఆ పార్టీ విజయానికి సహకరించడం ఒక కోణంలో చూడాలి. మరో రాజకీయ కోణంలో పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ప్రజా శ్రేయస్ కోరి క్రమశిక్షణతో కూడిన పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జిగా మర్రెడ్డి శ్రీనివాస్‌ను నియమిస్తే గొల్లప్రోలులో మరో రాజకీయ కోణం వెలుగు చూసింది అప్రమత్తంగా ఉన్న జనసేనపార్టీ అధిష్టానం ముందు జాగ్రత్త చర్యలుగా జనసేన పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అజయ్ కుమార్ పిఠాపురం ప్రజల మనోభావాలను దెబ్బ తినకుండా శనివారం ఉదయం 10 గంటలకు ఒక ప్రకటన విడుదల చేశారు. పిఠాపురం



నియోజకవర్గంలో జనసేన పార్టీకి కట్టుబడి పని చేస్తున్నటువంటి జనసైనికు లైన వీర మహిళలైనా పెద్ద నాయకులైనా పార్టీ క్రమశిక్ష ణకు కట్టుబడి పని చేయాలన్నారు అలాగే జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం శాసన సభ్యులు పవన్ కళ్యాణ్ పిఠాపురం ఇన్చార్జిగా నియ మించినటువంటి మర్రెడ్డి శ్రీనివాసుపై అనుచిత వ్యాఖ్యలు ఇన్చార్జి స్థాయిని తగ్గించి మాట్లాడటం ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్‌తో సైనికులు మర్యాద పూర్వకంగా మాట్లాడాల అన్నారు లేనియెడల పార్టీ క్రమశిక్షణ చర్యలకు గురి కాక తప్పదని జనసేన పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అజయ్ కుమార్ జన సైనికులను హెచ్చరించారు.

# మనసు స్వచ్ఛతగా ఉంటే మనం చేసే పనులు కూడా స్వచ్ఛతగా ఉంటాయి



**పాలకొల్లు రూరల్, సెప్టెంబర్ 21 మనం ప్రతినిధి :** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శివదేవుని చిక్కాల సచివాలయం వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం గ్రామ సర్పంచ్ దిడ్ల మణివజ్రం అధ్యక్షతన సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన మనసు స్వచ్ఛతగా ఉంటే మనం చేసే పనులు కూడా స్వచ్ఛతగా ఉంటాయని. అలాగే ప్రతి ఒక్కరు స్వచ్ఛతగా ఉండాలని అన్నారు. తద్వారా గాలి స్వచ్ఛంగా ఉండాలి. నీరు స్వచ్ఛంగా ఉండాలి. మనం తీసుకునే ఆహారం స్వచ్ఛంగా ఉండాలి అప్పుడే ఆరోగ్యకరంగా ఉంటామని తెలిపారు.

● డాక్టర్ డి మహేశ్వరరావు ● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

ఇవన్నీ బాగుండాలి అంటే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అప్పుడే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతామన్నారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సచివాలయం లోనూ స్వచ్ఛత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం వలన అనేక వ్యాధుల్ని నిర్మూలించు కోగలిగామని. ఇంకా దోమల ద్వారా వచ్చే వ్యాధులు. ఈగల ద్వారా వచ్చే వ్యాధులు. కలుషితమైన నీటి ద్వారా వచ్చే వ్యాధులను నిర్మూలించు కొనుటకు ప్రతి వ్యక్తి చెత్తాచెదారమును డ్రైనేజీలు. కాలువలు. చెరువులలో వేయకుండా శ్రద్ధ వహించాలని. అలాగే కలుషితమైన నీటిని త్రాగకుండా కాచి చల్లార్చి నీటిని మాత్రమే త్రాగాలని తెలిపారు. అనంతరం మొక్కలు నాటి. హై స్కూల్ విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు. సచివాలయం సిబ్బంది. వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు గుడాల హరిబాబు. గ్రామ కార్యదర్శి ఎస్. సుధారాణి, కే బి కే రమేష్ రెడ్డి. హై స్కూల్ హెడ్ మాస్టర్ పొట్ల రాము. డ్రిల్ మాస్టర్ గంగా మహేష్. ఎంపీటీసీ మేడిది శ్రీను. గ్రామ పెద్దలు కోటిపల్లి సత్యనారాయణ స్వామి. సాధనాల ఉదయభాస్కర్. గన్నాబత్తుల శివ గణేష్. జుత్తిక వెంకటచలం. పంపన శివ. మోపిదేవి శివశంకర్. గన్నాబత్తుల శ్రీనివాస్. ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం సుశీల. ఎం ఎల్ హెచ్ పి సుజిత. టీ హరిబాబు. తారకసత్య. కె.వి.ప్రసాద్. గోపాలకృష్ణ. తూము సుబ్బారావు, సచివాలయ సిబ్బంది ఆశా కార్యకర్తలు. డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# షేక్ అమీనా బీబిని అభినందించిన స్కూల్ యాజమాన్యం

**మైలవరం, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** స్థానిక బండి రామారావు ఆధ్వర్యంలో నడపబడుతున్న వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సెప్టెంబర్ ఒకటవ తేదీన సంభవించిన విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు పదవ తరగతి విద్యార్థిని (షేక్ బాషా కుమార్తె) షేక్ అమీనా బీబి అత్యధికముగా 59,241 రూపాయలు సేకరించి స్కూల్ యాజమాన్యానికి అందజేయడం జరిగింది. ఇందుకుగాను అమీనా బీబి ని స్కూల్ ప్రిన్సిపాల్ ఎంవి శ్రీనివాసరావు, కరస్పాండెంట్ పి.రాజారెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



# పూర్తి సబ్సిడీపై ఇచ్చే ఎలుకల నిర్మూలన మందును రైతులు పొందాలి



**ముదినేపల్లి, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** నూరుశాతం సబ్సిడీపై ప్రభుత్వం ఇచ్చే ఎలుకల నిర్మూలన మందుని పొందాలని రాష్ట్ర టిడిపి రైతు విభాగం ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహన్రావు రైతులకు సూచించారు. మండలంలో వ్యవసాయశాఖ పొలాలపై సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని అప్పారావుపేట, పేరూరు, శ్రీహరిపురం, ముదినేపల్లి గ్రామాల్లో చేపట్టింది. ఈ సందర్భంగా ఏడీఏ జి వెంకటమణి మాట్లాడుతూ ముదినేపల్లి మండలంలో అన్ని గ్రామాలకు 644 కిలోల ఎలుకల మందును పూర్తి సబ్సిడీపై ఇవ్వడం జరిగిందన్నారు. పొలాల్లో, ఖాళీ ప్రదేశాల్లో 98 శాతం నూకలు, రెండుపాళ్ళు నూనె 10 గ్రాములు చొప్పున పొట్లాలు చేసి ఎలుకలు తిరిగే కలుగుల వద్ద ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో వేణుమాధవ్, శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

# ఇంటినే పాఠశాల వాతావరణంలోకి తెచ్చిన గాంధీ మాస్టారు

పాలకొల్లు, సెప్టెంబర్ 21, మనం ప్రతినిధి::

విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి ప్రతిభ పాటవాళతో విద్యను అభ్యసించాలంటే ఇంటి నుంచే ఆ వాతావరణం కల్పించాలని చాలామంది ఉపాధ్యాయులు చెబుతుంటారు. అయితే ఆ విషయాన్ని ఆచరణలో పెట్టి చూపించారు తోలేటి గాంధీ మాస్టారు. ఎలమంచిలి మండలం ఏనుగువాని లంక గ్రామంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న గాంధీ మాస్టారు తన ఇంటిలో టీవీ లేకుండా చేసి పిల్లలకు ఆ టీవీ స్థానంలో పిల్లల విద్యా బోధనకు సంబంధించి అక్సరాలతో కూడిన పలకములను ఏర్పాటు చేసినారు. టీవీలు వల్ల ఎంత దుష్పరిణామాలు ఎదురవుతున్నాయో ఇప్పుడు అందరికీ తెలిసిన విషయం విధితమే. ఈ తరుణంలో ఇంటిలో పిల్లలకు టీవీ లేకుండా త్యాగం చేసి, ఆ సమయాన్ని పిల్లలకు విద్యాబోధనకు వెచ్చిస్తూ అందరికీ గాంధీ మాస్టారు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.



# పోషకాలు కలిగిన ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలి

– సెక్టార్ సూపర్వైజర్ హేమతులసి



**పోడూరు, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** పాలకొల్లు ప్రాజెక్టు, పోడూరు మండలం, జిన్నూరు సెక్టార్ కవిటం తూర్పు వీధి అంగనవాడి కేంద్రంలో శనివారం సెక్టార్( ఐసిడిఎస్ )సూపర్వైజర్ జి. హేమ తులసి ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారం మాసోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భవతులకు బాలింతలకు తల్లులకు కిశోర బాలికలకు, సెక్టార్ సూపర్వైజర్ హేమ తులసి పౌష్టిక ఆహారంపై పలు సలహాలను సూచనలను అందించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ హేమ తులసి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు, పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉంటారని అన్నారు. బాలింతలు గర్భవతులు తల్లులు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు పప్పులు ఆకుకూరలు కాయగూరలు పాల పదార్థాలు ఉండేలా చూసుకోవాలని, సూచించారు. ఐరన్ ఎక్కువగా లభించే ఆహార పదార్థాలు అయినటువంటి ఆకుకూరలను తినాలని, అలాగే కచ్చితంగా అంగనవాడి కేంద్రంలో ఇచ్చే బాలామృతం తీసుకోవాలని దానివల్ల కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యు డబ్ల్యు సిహెచ్ సూర్యకుమారి, ఏ డబ్ల్యు హెచ్ పి నాగమణి ఏఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు

# ఐపిఎస్‌బి నుంచి 20 నెలల పీజీ ప్రోగ్రామ్



**గాంధీనగర్, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** మేనేజ్‌మెంట్ విద్యలో కొత్త బెంచ్‌మార్క్‌లను నెలకొల్పడానికి ప్రసిద్ధి చెందిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బి), భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దే లక్ష్యంలో మరో సంచలనాత్మక ప్రోగ్రాం పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ ఫర్ యంగ్ లీడర్స్ (పీజీపీ వైఎల్)ను ప్రారంభించినట్లు ప్రకటించింది. 2025 మధ్య నుండి ప్రారంభమయ్యే ఈ 20 నెలల;పీజీపీ వైఎల్ లో;బిజినెస్ డిజైన్ ల్యాబ్, ఇన్నోవేషన్ ల్యాబ్‌తో సహా ముఖ్యమైన అనుభవపూర్వక అభ్యాస భాగాలు చేర్చి పాఠ్యాంశాలు రూపొందించబడ్డాయి. దీనిలో విద్యార్థులు తప్పనిసరిగా రెండు నెలల వేసవి ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐఎస్బి, ఇతర అత్యుత్తమ అంతర్జాతీయ బి-పాఠశాలల నుండి ప్రఖ్యాత అధ్యాపకులు బోధిస్తారు.

# తమ ఉద్యోగులందరికీ సైన్ లాంగ్వేజ్ శిక్షణ అందిస్తున్న కెఎఫ్‌సీ




**గాంధీనగర్, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** అంతర్జాతీయ సైన్ లాంగ్వేజ్ డే పురస్కరించుకుని తమ ఉద్యోగుల కోసం సైన్‌లాంగ్వేజ్ శిక్షణ కార్యక్రమాన్ని కెఎఫ్‌సీ ప్రారంభించింది. తమ ఉద్యోగులందరికీ ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా కెఎఫ్‌సీ ఇండియా అండ్ పార్టనర్ కంట్రీస్ జనరల్ మేనేజర్ మోక్ష్ చోప్రా తెలిపారు. తమ కెఎఫ్‌సీ క్షమత కార్యక్రమం ద్వారా వినికిడి లోపం కలిగిన వ్యక్తుల సామర్థ్యాలను వెలికి తీయడంతో పాటుగా అవకాశాలను కూడా కల్పిస్తున్నామని ఆయన తెలుపుతూ 2021 నుంచి తాము సైన్ లాంగ్వేజ్‌ను తమ కార్యకలాపాలలో వినియోగిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం తమ ఉద్యోగులందరూ సైన్‌లాంగ్వేజ్‌లో శిక్షణ పొందారని వెల్లడించేందుకు సంతోషిస్తున్నామంటూ , తమ సంస్థకు మాత్రమే దీనిని పరిమితం చేయకుండా ఆతిథ్య రంగంలో ఇతర సంస్థలకు కూడా ఈ భాషను విస్తరించే ప్రయత్నాలను కొనసాగిస్తామన్నారు. పలు నగరాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్‌లను ఏర్పాటుచేశామన్న ఆయన వినియోగదారులను సైతం ఈ భాష తెలుసుకోవాల్సిందిగా ప్రోత్సహిస్తున్నామన్నారు.

# జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలకు మందులను అందించిన రాంకో సిమెంట్స్




**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలకు రాంకో సిమెంట్స్ వారు మందులను అందించారు. ఇటీవల సంభవించిన వరదల కారణంగా అంటూ వ్యాధుల సంక్రమించకుండా ప్రస్తుత అవసరాలకు సరిపడా మందులను ప్రభుత్వ వైద్యశాలకు అందిస్తున్నట్లు రాంకో సిమెంట్ ఓ హెచ్ సి జి ఎం డాక్టర్ ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ హరీష్ కు ఈ మందులను అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ హరీష్ మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా నివారించటం కోసం మందులను అందించిన రాంకో సిమెంట్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ కో సిమెంట్ ప్రతినిధులు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 18 కొత్త బ్యాంకింగ్ అవుట్ లెట్‌లు ప్రారంభించిన ఉత్కర్ష్ ఎస్ఎఫ్ బీఎల్

**గాంధీనగర్, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ బీఎల్) ఈరోజు తన 15వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశం అంతటా 18 కొత్త బ్యాంకింగ్ అవుట్‌లెట్‌లను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ విస్తరణ దేశవ్యాప్తంగా మొత్తం (ఉత్కర్ష్ ఎస్ఎఫ్ బీఎల్) బ్యాంకింగ్ అవుట్‌లెట్‌ల సంఖ్యను 966కి తీసుకువచ్చిందని ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ పర్వీన్ కుమార్ గుప్తా చెప్పారు. బీహార్ లో నాలుగు, హిమాచల్ ప్రదేశ్ లో ఒకటి, జార్ఖండ్ లో రెండు, కేరళ లో రెండు, మధ్యప్రదేశ్ లో మూడు, మహారాష్ట్ర లో ఒకటి, ఒడిశా లో రెండు, ఉత్తరప్రదేశ్ లో రెండు, ఉత్తరాఖండ్ లో ఒకటి మొత్తం ఎనిమిది బ్యాంకింగ్ అవుట్ లెట్ లు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. వినూత్న కస్టమర్ కేంద్రీకృత బ్యాంకింగ్ పరిష్కారాలను అందించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ గోవింద్ సింగ్ మాట్లాడుతూ ఉత్కర్ష్ కోర్ ఇన్వెస్ట్ లిమిటెడ్ ప్రారంభం నుండి ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌గా మారడం వరకు, గత సంవత్సరాలుగా వృద్ధి, అభ్యాసం, నిబద్ధతతో కూడిన విజయమని వ్యాఖ్యానించారు.

# ప్రపంచ ఓజోన్ దినోత్సవ వేడుకలు



**మైలవరం, సెప్టెంబర్ 21 వుదయం న్యూస్ :** స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబర్ 16 నుండి 22, 2024 వరకు ప్రకృతి క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం పోస్టర్ ప్రదర్శనలు మరియు చిత్రలేఖన పోటీలు ఏర్పాటు చేయబడినవి. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు సుమారు 100 మందికి పైగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఓజోన్ పట్టికరహితత మరియు వాతావరణానికి సంబంధించిన విషయాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను పోస్టర్ రూపంలో చూపారు. అలాగే, చిత్రలేఖన పోటీ ద్వారా విద్యార్థులు తమ చిత్రకళను ప్రదర్శించి, వాతావరణ మార్పులపై తమ అవగాహనను పెంచుకున్నారు. ఈ కార్యక్రమాలను ప్రకృతి క్లబ్ సమన్వయ కర్తలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడుతూ, "ఓజోన్ పరిరక్షణ ప్రతిదినం మన సమాజానికి అత్యంత కీలకమైందని" పేర్కొన్నారు. వాతావరణ పరిరక్షణ పట్ల యువతలో అవగాహన కలిగించడమే ఈ కార్యక్రమాల ఉద్దేశ్యమని అన్నారు. ఈ వేడుకలు, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించడమే కాకుండా, సృజనాత్మకతను ప్రోత్సహించడంలో కీలకపాత్ర వహించాయి. ఈ కార్యక్రమంలో ప్రకృతి క్లబ్ కో ఆర్డినేటర్స్ .షాహిదా నీలోఫర్, వి.భాగ్యలక్ష్మి లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్కల గాంధీకి ముఖ్యమంత్రి ప్రసంశలు

## నిలకడ కలిగిన రాజకీయాలతో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న అక్కల గాంధీ



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్-21, మనం న్యూస్ :** రాజకీయాలంటే అంత ఆషామాషీ కాదు. అందులో రాణించాలంటే ఎంతో ఓర్పు, నేర్పు అవసరం. అందుకు సరిగ్గా సరిపోయే ఉదాహరణ అక్కల రామ్మోహనరావు (గాంధీ). తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడి తోనే ప్రసంశలు పొందడం అంటే అంత సాదారణ విషయం కాదు. ఇటీవల విజయవాడ, కొండపల్లి మున్సిపాలిటీ పరిదిలోని ఆయా ప్రాంతాలు వరదలతో ముంపుకు గురి కావడమే కాకుండా బుడమేరుకు గండి పడడం రాష్ట్ర స్థాయిలో సంచలంగా మారింది. ఈ నేపథ్యంలో బుడమేరు గండిపూడ్చుతున్న పనులను పర్యవేక్షించేందుకు కొండపల్లి వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రాసాదుతో కలిసి గండి పూడ్చుతున్న పనులను వర్షంలో సైతం పర్యవేక్షిస్తున్న అక్కల గాంధీని ప్రసంశించారు. పదవితో పనిలేకుండా ప్రజల శ్రేయస్సుకోసం పాటుపడుతున్న నీలాంటి వారు ప్రజలకు అవసరమంటూ ఈ సందర్భంగా చంద్రబాబు కితాబిచ్చారు. దీంతో అక్కల గాంధీ ఒకింత ఆశ్చర్యానికి గురై, ఆనందం వ్యక్తం చేశారు. కొండపల్లికి చెందిన అక్కల గాంధీ 2019వరకు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఎంపిటిసి గా , మండల ఉపాధ్యక్షునిగా, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, అల్ ఇండియా హస్తకళల (హ్యాండి క్రాఫ్ట్స్) డైరెక్టర్ గా పదవులు చేసి ఎక్కడా మచ్చలేని నాయకుడిగా ప్రజల నుండి ప్రసంశలందుకున్న అక్కల గాంధీ లగడపాటి రాజగోపాల్ కు నమ్మిన బంటుగా వ్యవహరించారు. లగడపాటి కొండపల్లి వస్తే గాంధీ ఇంటికి వెళ్లకుండా ఉండరంటే అతిశయోక్తి కాదు. రాష్ట్ర విభజన తరువాత పరిణామాలతో జనసేనలోకి వెళ్లిన ఆయన పవన్ కళ్యాణ్ వద్ద నమ్మకం సాదించారు. రాష్ట్ర స్థాయి భాధ్యతలతో పాటు మైలవరం నియోజకవర్గం ఇంచార్జి భాధ్యతలను సైతం ఆయన ఎంతో చాకచక్యంగా నిర్వహించారు. జనసేన పార్టీకి రాష్ట్ర అధికార ప్రతినిధిగానే కాకుండా మైలవరం నియోజకవర్గానికి ఇంచార్జిగా భాధ్యతలను బుజానికెత్తుకున్న నాటి నుండి ఇప్పటి వరకు ఎంతో ఓర్పు, నేర్పుతో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అక్కల గాంధీ సక్సెస్ అయ్యారనే చెప్పాలి. పార్టీలో చీలికలు , పీలికలు తీసుకురావాలని కొందరు విఫలయత్నాలు చేసినా ఎక్కడా తొణకకుండా ఆచితూచి అడుగులు వేస్తూ కేడర్ కు బరోసా నివ్వడంలో అక్కల గాంధీకి వేరెవ్వరూ సాటి లేరనే చెప్పాలి. ప్రజల అవసరతను ఆసరాగా చేసుకుని కొంత చిల్లర పడేసి ఫోటోలకు ఫోజులిచ్చి కొందరు చిల్లర రాజకీయాలు చేసినా గాని అదరకుండా, బెదరకుండా తనకున్న రాజకీయ అనుభవంతో అవలీలగా ముందుకు వెళ్లారు అక్కల గాంధీ. రాజకీయమంటే కేవలం పదవికోసం మాత్రమే కాదు ప్రజలకు సేవ చేసేందుకే అని చెప్పిన పవన్ కళ్యాణ్ సిద్దాంతాన్ని తాను ఆచరిస్తూ మైలవరంలో టికెట్ రాకపోయినా పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహించిన ఆయనను కొంతమంది అవహేళన చేసినా, తనకు పవన్ కళ్యాణ్ ఆధేశాలు మాత్రమే ముఖ్యమని చెప్పి విమర్శలను పట్టించుకోకుండా జనసేన పార్టీ బలోపేతానికి అలుపెరుగి సైనికుడిగా ప్రజలకు నేనున్నానంటూ వరద నీటిని లెక్క చేయకుండా ప్రజల్లో మమేమకమైన అక్కలగాంధీ రాజకీయాలలోకి నూతనంగా వస్తున్న యవతకు ఆధర్శమనే చెప్పాలి.

# సాగర్ తీరం పరిశుభ్రతకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి






## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**నర్సాపురం,సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంలో భాగంగా మత్స్యకార సంక్షేమ సమితి, ఇన్సిస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ సాగర్.. సురక్షిత సాగర్ కార్యక్రమంలో శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, నరసాపురం శాసన సభ్యులు బొమ్మడి నాయకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరోప్, యూఎస్ఏ బీచ్ లు కన్నా మన బీచ్ లు చాలా బాగుంటాయని, కాకపోతే మన వద్ద పరిశుభ్రత కొరవడుతుందన్నారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, పరిశుభ్రత అనేది మన సంస్కారంలో స్వభావంలో ఇమిడిపోవాలన్నారు. మనం ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం వేరొకరు వచ్చి శుభ్రపరుస్తారు అనే ఆలోచన ధోరణిలో మార్పు వచ్చినప్పుడే స్పష్టమైన పరిశుభ్రత కనిపిస్తుంది అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యంగా విద్యార్థులు, యువత గుర్తించుకోవాలన్నారు. మన నుండి మన పిల్లలు త్వరగా నేర్చుకుంటారని, పెద్దల నుండే స్వచ్ఛత మొదలవాలన్నారు. ప్రతిరోజు మన దినచర్యలో భాగంగా శుభ్రతను కచ్చితంగా పాటించాలన్నారు. పర్యాటకులు ప్రమాదాల బారిన పడకుండా తీర ప్రాంతంలో 20 బొట్లుతో గస్తీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. శాశ్వతంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, సిమెంటు కట్టడాలతో కూడిన డస్ట్ బిన్‌లను తప్పక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నరసాపురం నియోజకవర్గం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ మన ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధించ గలమన్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే మానవ చర్యల వలన నదులు, సముద్రాలు పొంగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించాలంటే సముద్ర తీరం స్వచ్ఛతతో కూడిన పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. బీచ్ స్నానానికి వచ్చినవారు లోతైన ప్రాంతం వెళ్లకుండా ఒడ్డునే స్నానాలు చేయాలని సూచించారు. పేరుపాలెం బీచ్‌లో మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు వలన ప్రమాదాలను అరికట్టేందుకు దోహదపడుతుందని, మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్‌కు విన్నవించడం జరిగింది. బీచ్‌లో ఒక కిలోమీటర్ పరిధిలో వున్న చెత్తను, గాజు సీసాలను, వ్యర్థ పదార్థాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, పాఠశాల విద్యార్థులు, మత్స్యకార సంక్షేమ సమితి సభ్యులు, ఇన్సిస్ సంస్థ సభ్యులు, తదితరులు స్వయంగా ఏరి, చెత్త సంచులలో వేయడం జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దశావతార సహిత మహా మత్స్య నారాయణ స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు అనంతరం, వేద పండితుల ఆశీర్వచనాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, నరసాపురం ఆర్డిఓ ఎం.అచ్యుత్ అంబరీష్, స్థానిక నాయకులు కొత్తూరి రామరాజు, కొవ్వలి ఎతిరాజా రామ్మోహన్ నాయుడు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ వి ఎస్ ప్రసాద్, సెట్ వెల్ సీఈవో కేఎస్ ప్రభాకర్ రావు, నరసాపురం డివిజన్ డిఎస్పి ఎన్.బి.ఎం మురళీకృష్ణ, మొగల్తూరు తహసిల్దార్ సిహెచ్ విద్యాపతి, సర్పంచ్ అందే వెంకటలక్ష్మి, ఎంపీటీసీ అందే ముక్తేశ్వరరావు, పేరుపాలెం సౌత్ సర్పంచ్ తిరుమాని విజయలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ బి.శ్రీ వెంకటరమణ, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మైలా శ్రీనివాస అర్జున కుమార్, బి.సీతారామరాజు, గున్న బత్తుల ట్రస్ట్ ఫౌండర్ నందిని ప్రసాద్, ఇన్సిస్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడును రాష్ట్రంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెడతా

- రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి
- నూజివీడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్థసారథి





**నూజివీడు, సెప్టెంబర్, 21 మనం న్యూస్ :** నూజివీడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులోని ఎం.ఆర్. అప్పారావు కాలనీలో త్రాగునీటి పైపులైన్ల నిర్మాణానికి శనివారం మంత్రి పార్థసారథి శంఖుస్థాపన చేశారు. ఎన్.డి.ఏ. కూటమి వంద రోజుల పండుగ కార్యక్రమంలో భాగంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంపై ముద్రించిన స్టిక్కర్‌ను ప్రజల ఇళ్లకు వెళ్లి అంటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం గత 100 రోజులల్లో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేసి, వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పాలేరు ను అవుతానని ఎన్నికలకు ముందు మీకు ఇచ్చిన మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని, నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, రాష్ట్రానికే మోడల్ నియోజకవర్గంగా నిలబెడతానన్నారు. నూజివీడు పట్టణం అంతా ఒకేవిధమైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తామన్నారు. ఈ మేరకు టెండర్లు పిలిచామని, నెలరోజుల్లోగా పనులు ప్రారంభిస్తామన్నారు. నూజివీడులో ఎం.ఆర్. అప్పారావు కాలనీ అతిపెద్ద కాలనీ అని, కాలనీ అభివృద్ధి కి అవసరమైన త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజ్, వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో త్రాగునీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ఎం.ఆర్. అప్పారావు కాలనీలోని 24 రోడ్లలో 10 రోడ్లలో పైపులైన్ల ఏర్పాటుకు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన రోడ్లలో కూడా పైపులైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. కాలనీ ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని, ఆర్.టి.సి. బస్ సర్వీస్ ఏర్పాటుచేస్తామని, ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కాలనీలో ఆసుపత్రి నిర్మాణ పనులు నెలలోగా పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామిశెట్టి త్రివేణి దుర్గ, మునిసిపల్ కమీషనర్ ఆర్. వెంకట్రామిరెడ్డి, డీఈ లక్ష్మీనారాయణ, ప్రముఖులు బర్మా ఫణిబాబు, కాపా శ్రీనివాసరావు , తలపంటి రాజశేఖర్, చెరుకూరి దుర్గాప్రసాద్, మున్సిపల్ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూజివీడు పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 వేల రూపాయల చెక్కును మంత్రి పార్థసారథి కి అందించారు. ఈ సందర్భంగా విపత్తు సమయంలో మానవత్వంతో స్పందించి విరాళం అందజేసిన మహిళలను మంత్రి అభినందించారు.

# బాల్యవివాహాలు చట్ట రిత్యా నేరం




- సెక్టార్ సూపర్వైజర్ కె మోహనరాణి
- ఆడపిల్లల్ని చిన్నచూపు చూడకూడదు.
- ఆడపిల్లలకు క్రమశిక్షణతో కూడిన స్వేచ్ఛను కల్పించాలి

**పోదూరు, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** పోదూరు మండలం, కొమ్ము చిక్కాల గ్రామంలో ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ కె మోహనరాణి ఆధ్వర్యంలో బేటి బచావో – భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు చేసుకుంటే వాటి వలన కలిగే దుష్ప్రభావాలు నష్టాలను గురించి సుదీర్ఘంగా వివరించారు.ఎవరైనా బాల్య వివాహాలు చేసుకుంటే అటువంటి వివాహాలు చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారికి కూడా ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి కఠినమైన శిక్షలు వేస్తారని అవగాహన కల్పించారు. మరి ముఖ్యంగా గ్రామాల్లో బాల్యవివాహాలు జరగకుండా కమిటీ బాధ్యత వహించాలని సూచించారు.తదనంతరం సెక్టార్ సూపర్వైజర్ మోహనరాణి మాట్లాడుతూ బాలికలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని అటువంటి అవగాహనను ఇంటి దగ్గర తల్లిదండ్రులు పాఠశాలల్లో ఉపాధ్యాయులు బాలికలకు తెలియజేయాలని అన్నారు.అలాగే బాలికలకు అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు అటువంటి సంఘటనలను తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు నిర్భయంగా చెప్పగలిగే ధైర్యం ఉండాలని అన్నారు. అంతేకాకుండా బాలలను కూడా మంచి ప్రవర్తనావళితో తీర్చిదిద్దినప్పుడే దేశ ప్రగతితో పాటు ప్రశాంతకరమైన సమాజం ఏర్పడుతుందని తెలియజేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కేవలం గదులకే పరిమితం కాకుండా ప్రజల్లోకి వెళ్లి వారు అవగాహన పొందేలా కార్యక్రమాలు ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లల్ని చిన్నచూపు చూడకుండా ఉన్నత చదువులు చదివించి ఆడబిడ్డలా ఎదుగుదలను అణిచివేయకుండా వారు ఉన్నత స్థితికి వచ్చే వరకు ప్రతి తల్లిదండ్రులు ఖచ్చితమైన బాధ్యత వహించాలని అలాగే క్రమశిక్షణతో కూడిన స్వేచ్ఛ వారికి కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వై వీరమ్మ, ఎం సి హెచ్ పి సిహెచ్ఓ పి శాంతి ప్రియ, ఎంపిహెచ్ఎ టి భాగ్యవతి, ఆశా కార్యకర్తలు యు పుష్పలత, బి అరుణ, జి శారద, అంగన్వాడీ కార్యకర్తలు యు వెంకటలక్ష్మి, కె లక్ష్మీనరసమ్మ, టి అనంత కుమారి, జి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రామ్ కో సిమెంట్స్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ చేతుల మీదగా బాధితులకు అందచేత





**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన జగ్గయ్యపేట పట్టణంలోని మిట్ట గూడెం కర్ల బజార్ ప్రాంతాలలో వరద బాధితులకు రాంకో సిమెంట్స్ వారు నిత్యవసరాలనుశనివారం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ చేతుల మీదగా బాధితులకు నిత్యవసర సరుకులను అందజేశారు. శాసనసభ్యులు శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో రామ్ కో సిమెంట్ యాజమాన్యం వారు జగ్గయ్యపేట లో గల మిట్టగూడెం కర్ల బజారు ప్రాంతంలో వరద బాధితులకు సుమారు 200 మంది బాధితులకునిత్యావసర సరుకులను అందచెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు రామ్ కో సిమెంట్ యాజమాన్యం వారు ఎల్లవేళలా సహాయ కార్యక్రమాలు అందిస్తున్నారనితెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ రాం రాజగోపాల్, యువ నేత శ్రీ రామ్ చిన్నబాబు , మున్సిపల్ మాజీ చైర్మన్ నూకల కుమార్ రాజా, రాం కో సిమెంట్ కంపెనీ ప్రెసిడెంట్ – మాన్యుఫాక్చరింగ్ ఆశిష్ కుమార్ శ్రీవాస్తవ , సీనియర్ జి. యం – అకౌంట్స్ %ఇ% అడ్మిన్ శ్రీ ఫరూక్ మొహమ్మద్, సీనియర్ డి.జి.యం శ్రీ యం. రామకృష్ణ సాయి , %ంక్షు% జి.యం డాక్టర్ సంకు రాజా కేశవ్ ప్రసాద్, సెక్యూరిటీ విభాగ సీనియర్ మేనేజర్ కె వెంకట శివాజీ మరియు రాం కో సిమెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట వైసిపి ఇన్చార్జిగా ఎవరంటూ నియోజకవర్గంలో చర్చ

తన్నీరు నాగేశ్వరరావు, ఇంటూరి రాజగోపాల్ (చిన్న) లపై ఊహాగానాలు





**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** మాజీ ప్రభుత్వ విప్ మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయ భాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినకార ణంగా జగ్గయ్య పేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాధ్యతలు ఎవరిని వరిస్తా యంటు నియోజకవర్గంలో చర్చ సాగుతోంది. సామినేని ఉదయ భానుకు అత్యంత ఆప్తునిగా పేరుందిన మాజీ మున్సిపల్ చైర్మన్, కేడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్, విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత తన్నీరు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్న) లలో ఎవరు జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అవుతారంటూ ప్రధాన చర్చ సాగుతోంది. వీరే కాక పెనుగంచిప్రోలు కు చెందిన సీనియర్ నేత మాజీ నే డ్ క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్తో సహా మరికొందరు ప్రముఖులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.వీ రేకాక ఈ నియోజకవర్గానికి చెందిన మహిళ నేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అధినాయకత్వంతో మంచి సంబం ధాలు ఉన్న మాజీ మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ పేరు సైతం ప్రముఖంగా వినిపిస్తోంది. సామినేని ఉదయభాను తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన కార్యకర్తల సమా వేశానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రముఖులుగా ఉన్న తన్నీరు నాగేశ్వరరావు ఇంటూరి చిన్న ల తో సహా ఒక సామాజిక వర్గానికి చెందిన నేతలు ఎవరు హాజరు కాకపోవటం చర్చనీయాంశంగా మారింది. తన్నీరు నాగేశ్వరరావు సామినేని ఉదయభానుకు అత్యంత ఆప్తులుగా పేరు ఉండటమే కాక మున్సిపల్ కౌన్సిలర్గా అటు తర్వాత మున్సిపల్ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తిం చారు. సామినేని ఉదయభాను సిఫార్సు మేరకు కేడీసీసీ బ్యాంకు చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించారు.

నియోజకవర్గంలో సామినేని ఉదయభాను అత్యంత సన్నిహితు నిగా తన్నీరు నాగేశ్వరరావు పేరు పొందారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేతగా నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అందరు నాయకులతో సన్నిహిత సంబంధాలు పరిచయాలు ఉండటం వివాదాలకు తావు లేకుండా వ్యవహరిస్తారని పేరు ఉంది.ఇక ఇంటూరి చిన్న విషయానికి వస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో యువ నేతగా పేరుపొంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒప్పందం ప్రకారం తన్నీరు నాగేశ్వరరావు తరువాత మున్సిపల్ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొద్ది కాలం సామినేని ఉదయభాను కు కొద్దిగా దూరంగా ఉన్న ఎన్నికలకు ముందు పార్టీ విజయం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు అవిశ్రాంతంగా కృషి చేశారు. చైర్మన్గా వ్యవహరిస్తున్న తరుణంలో పలు సందర్భాలలో కార్మికు లతో పాటు తాను కాలువలలో దిగి పనిచేయటం, ప్రజా సమస్యలపై అధికారులను నిలదీయడం, నిర్ణయాలు త్వరగా తీసుకోవటం యువతలో మంచి అనుచరుగణం ఉండ టం ప్రశ్నించే తత్వం మెండుగా ఉండటంతో పాటు నియోజకవర్గంలో రాజకీయంగామంచి సంబం ధాలు ఉండటం, నియోజకవర్గంలో బలమైన ప్రతిపక్ష నేత ఎవరని ప్రశ్న ఉదయిస్తున్న ఈ తరుణంలో ఇంటూరి చిన్న అయితే బాగుంటుందనే మాట కూడావినిపిస్తోంది. ఎవరు నీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్బాధ్యతలు దక్కుతాయి అనే అంశంపై నియోజకవర్గంలో విస్తృతంగాచర్చలు సాగుతున్నాయి.

# శ్రీఆది గణపతి స్వామి వారి అన్న సమారాధన



**కాట్రేనికోన, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** కాట్రేనికోన గ్రామ దేవత శక్తి స్వరూపిణి శ్రీ మావుళ్ళమ్మ తల్లి ఆలయ సన్నిధిలో వేంచేసి ఉన్న శ్రీ ఆది గణపతి స్వామి వారి నవరాత్రి మహోత్స వములు ముగింపు సందర్భంగా శనివారం మావుళ్ళమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రీ ఆది గణపతి స్వామి వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ అధ్యక్షులు ఆనివిళ్ల సాయిబాబా, తటవర్తి వెంకటరత్నం, బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, ఆలయ అర్చకులు ఫణికాంత్ శాస్త్రి, రామకృష్ణ పరమహంస, గ్రంధి రాంప్రసాద్, సురేష్, బదరి, ఆ కొండి శ్రీకాంత్, మంత్రి ప్రగడ శ్రీనివాస్, వేదుల శ్రీను, పలువురు మహిళా మణులు, బ్రాహ్మణ సంఘ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, వర్తక సంఘాలు వారి సహాయ సహకారాలతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించారు.

# జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**తాళ్లపూడి, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తాళ్ళపుడి మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు మలకపల్లి; జెడ్పి హై స్కూల్; లో జరిగాయి. అండర్ 14, 17 బాల, బాలికలకు. ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, చెస్, యోగా, షటిల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్లో మండలంలో ఎనిమిది పాటశాల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక; చేశారు. వీరు త్వరలో జరగబోయే; జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారని క్రీడోపాధ్యాయులు తెలిపారు. ఈ ఆటల పోటీలను మలకపల్లి గ్రామ సర్పంచ్ రాపాక; రాజేశ్వరి ప్రారంభించారు.; టీడీపీ నాయకులు, ఉప సర్పంచ్ రామారావు, టీడీపీ ఎస్సి నాయకులు గెడ్డం జగజివన్, వినోద్, ప్రధానోపాధ్యాయురాలు వాసవి, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్; నాగరాజు, రాజేంద్ర, సతీష్, శ్రీలక్ష్మి, క్రీడోపాధ్యాయులు పాల్గొన్నారు

# దుర్గ గుడిలో ఏర్పాట్లు పరిశీలించిన విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖర్ బాబు





**విజయవాడ, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** విజయవాడ నగర పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు శనివారం నాడు ఆలయ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి దసరా సందర్భంగా అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వారు చేసిన ఏర్పాట్లను పోలీస్ అధికారులు కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి సూచనలిచ్చారు. అందులో భాగముగా ఘాట్ రోడ్, ఓం టర్నింగ్ నుండి ఉచిత దర్శనం, రూ.100, రూ.300, రూ.500 టిక్కెట్ ల క్యూలైన్‌లు, లోపలికి ప్రవేశించే స్థలం, బయటకు వేళ్లు మార్గాలతో పాటు, విఐపి లైన్, దేవస్థానం లోపలి క్యూ లైన్ లు, కౌంటర్లు, పూజలు అనంతరం ఉభయదాతల క్యూ లైన్ లు, తదితర ఏర్పాట్లు గురించి క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు పోలీస్ కమీషనర్ వారికి అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచేత వేద ఆశీర్వచనం కల్పించి అమ్మవారి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ గౌతమి శాలి, పోలీస్ అధికారులు, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ కె వి ఎస్ కోటేశ్వరరావు, ఇంజినీరింగ్ సిబ్బంది ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దర్భగూడెం గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం



**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జీలుగుమిల్లి మండల జనసేన ప్రెసిడెంట్ పసుపులేటి రాము అన్నారు.'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమం శుక్రవారం దర్భగూడెం గ్రామంలో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు వందరోజుల పాలనలో పింఛన్ల పెంపు,మెగా డీఎస్సీ,అన్న క్యాంటీన్లు,ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలే ఇది మంచి ప్రభుత్వం అంటున్నారని అన్నారు.చేసిన పనులను,చెయ్యాల్సిన పనులను ప్రజలవద్దకే వెళ్లి చేస్తున్నామన్నారు.మంచి పనులు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురించి ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మన సాంబశివరావు,కొర్స దుర్గారావు ,అలవాల గంగిరెడ్డి,బుడిపుటి చిరంజీవి, పద్దం వెంకటకృష్ణ, కొప్పుల నాగయ్య,చిలక పండు, పీతల వెంకటేశ్వరరావు,ఇంగిర్తి వెంకటేష్,కారం సుజాత, కె.దావీద్ రాజ్ మరియు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సన్నద్ధం



**తాళ్లపూడి, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** రానున్న ఖరీఫ్ సీజన్లో రైతు పండించిన ధాన్యం సేకరణ, కొనుగోలు కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులు, రైతులు, రైస్ మిల్లర్లతోను జె.సి చిన్న రాముడు; ;అధ్యక్షతన; తాళ్లపూడి మండల తహశీల్దార్ కార్యాలయం లో సమన్వయం సమావేశం నిర్వహించారు. ఖరీప్ సీజన్ లో తూర్పు గోదావరి జిల్లాలో 4 లక్షల 42 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలన్న లక్ష్యం గా ఏర్పాట్లు చేసున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలతో పాటు రైస్మిల్లర్ల ఇబ్బందులు కూడా తెలుసు కుంటున్నట్లు, గొనె సంచులు, వేయింగ్ మిషన్లు తదితర ఇబ్బందులు చర్చిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మాధవరావు, మాట్లాడుతూ ఈ సీజన్ లో జిల్లా లోని 18 మండలాల్లో 70 వేల 600 హెక్టార్స్ లో వరి పంట ఉందని, మొదటిగా ఫైన్ వెరైటీ వస్తుందని, స్వర్ణ, పి.ఎల్ 12,; ఎం.టి.యూ 13.18 రకాలు రైతులు పండించారని అన్నారు. మండల స్థాయి లో అధికారులు కూడా రైతులకు అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ సందర్భంగా జె.సి తాడిపూడి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించారు. జె.సి వెంట డి.ఎస్.ఓ భాస్కర్, డి.ఎం రాధిక, కొవ్వూరు ఏ.డి.ఏ చంద్రశేఖర్, తాళ్లపూడి మండల తహశీల్ధార్ రవీంద్రనాథ్,; ఏ.ఓ రుచిత సీ.ఎస్.; డి.టి దివాకర్ రైస్మిల్లర్ సంఘ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన్ తదితరులున్నారు.

# సాక్షి పత్రికలో తప్పుడు కథనం ఇంటిదొంగల నిర్వాకం



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఛీకొట్టి 11 సీట్లకే పరిమితం చేసినా వైఎస్ఆర్ సీపీకి ఇంకా బుద్ధి రాలేదని తెలుగుదేశం పార్టీ హనుమాన్ జంక్షన్ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు అట్లూరి శ్రీనివాసరావు, గార్లపాటి రాజేశ్వరరావు, నాయకుడు చిన్నాల లక్ష్మీనారాయణ ధ్వజమెత్తారు. సాక్షి పత్రికలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుపై ప్రచురించిన తప్పుడు కథనాన్ని వారు తీవ్రంగా ఖండించారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ తప్పుడు వార్తలు రాయించుకుని వైఎస్ జగన్మోహన్ రెడ్డి సైకో ఆనందం పొందుతున్నాడని దుయ్యబడ్డారు. గడిచిన 100 రోజుల టిడిపి కూటమి ప్రభుత్వ పరిపాలనలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని చెప్పారు. మల్లవల్లి, వీరపనేని గూడెంలో ఏపీఐఐసి పారిశ్రామిక వాడల్లో పరిశ్రమల ఏర్పటుకు యార్లగడ్డ చొరవ చూపారని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ నిర్వాకంతో మలవల్లి లో నిలిచిపోయిన అశోక్ లేలాండ్ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ పునర్ ప్రారంభించడానికి పలుమార్లు అధికారులతోనూ, సంస్థ యాజమాన్యంతోను యార్లగడ్డ చర్చలు జరిపారని గుర్తు చేశారు. గన్నవరంలో ఐటీ పరిశ్రమలు ఏర్పాటు, హెచ్ సి ఎల్ విస్తీర్ణం, ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విశేష కృషి చేశారని చెప్పారు. బుడమేరు వరద సమయంలో రెండు వారాల పాటు వేలాది మందికి ఆహారం సరఫరా చేయటంలో రేయింబగళ్ళు తీవ్రంగా శ్రమించారని, ముంపు ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారని చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉండడంతో నాయకులు మధ్య అంతర్గత కలహాలు సృష్టించేందుకు సాక్షి పత్రిక ద్వారా వైఎస్ఆర్సిపి వృధా ప్రయాస చేస్తుందని ఎద్దేవా చేశారు. కొంతమంది ఇంటి దొంగలు మాజీ ఎమ్మెల్యేకు టచ్ లో ఉంటూ దురుద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరూ ఎన్ని కుయుక్తులు పన్నినా గన్నవరం నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీకి, యార్లగడ్డ వెంకట్రావు వెంటే ఉంటారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు వరిగంజి కిషోర్, కర్రా ప్రసాద్ పాల్, కడవకొల్లు రాజేష్, తాడిశెట్టి శ్రీను పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో సాక్షి పత్రికలను తగులబెట్టారు.

# యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్‌పై అవగాహనా సదస్సు



**మైలవరం, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యం లో పట్టణ పోలీస్ వారి సంయుక్త సహకారం తో "యాంటీ ర్యాగింగ్ మరియు, సైబర్ క్రైమ్" అనే అంశాల పై ఒక రోజు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యస్.వై.ప్రసాద రావు, స్థానిక ( సి.ఐ.) డి.చంద్ర శేఖర్, (సైబర్ క్రైమ్ సి.ఐ) పి .శ్రీను, (సైబర్ క్రైమ్ ఎస్సై ) మారుతీ ముఖ్య అతిధులు గా విచ్చేసారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పి .శ్రీను మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జీవితాలను చిత్తు చేస్తున్నాయిని వాటి వలన విద్యార్థులు విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. అలాగే యువత ఆన్లైన్ యాప్ లకు దూరంగా ఉండి జీవితాన్ని కాపాడుకోవాలన్నారు. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి సోషల్ మీడియా లో ఆక్టివ్ గా ఉంటూ ఎటువంటి సెక్యూరిటీ లేని యాప్స్ ని మొబైల్ లో ఉపయోగిస్తూ ఆన్లైన్ మోసాలకు గురి అవుతున్నారు, తద్వారా ఆన్లైన్ మోసగాళ్లు మనల్ని బెదిరించి మన నుండి డబ్బులు వసూళ్లు చేస్తున్నారు, ఎక్కువగా యువత ఇంటర్నెట్, సోషల్ మీడియా లో ఫొటోస్ పెట్టడం వలన సైబర్ నేరగాళ్లు వాటిని ఉపయోగించుకొని వివిధ నేరాలను చేయడానికి పాలుపడుతున్నరని వారు విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడుతూ యువత ఆన్లైన్ బెట్టింగ్స్ దూరంగా ఉండాలని మరియు ఇంటర్నెట్‌కి వినియోగచటం వలన అనేక అనర్ధాలు జరుగుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం ఇంజనీరింగ్ కళాశాలల్లో నిర్వహించడం వల్ల యన్ .యస్ .యస్ వాలంటీర్లు గ్రామాలలో ప్రజలకు అలాగే విద్యార్థులకు ఆన్లైన్ మోసాల వల్ల కలిగే అనర్ధాలను వివరించి, మానవతా విలువలు, సంబందాలకు ముఖ్య విలువలు ఇవ్వాలని, మొబైల్ కి బానిసలుగా కాకుండా ఉండాలన్నారు. ఏ.సి.పి, యస్ వై.ప్రసాద రావు మాట్లాడుతూ యాంటీ ర్యాగింగ్ పై అవగాహన చాలా అవసరమని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెలగి మొదటి సంవత్సరం విద్యార్థులతో చెడుగా ప్రవర్తించకుండా ర్యాగింగ్ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, ర్యాగింగ్ వల్ల ఎదురయ్యే పరిణామాలు, వివిధ సెక్షన్ ల యొక్క శిక్ష ల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై సుధాకర రావు, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, డీన్స్, విభాగాధిపతులు, యస్.యస్ ప్రోగ్రాం అధికారి బి.శివహరిప్రసాద్, వివిధ విభాగాల యన్.యస్.యస్ కో ఆర్డినేటర్లు, కళాశాల నుండి 700 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు హాజరు అయ్యారని తెలిపారు.

# నామా కొండబాబు యూత్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**తాళ్లపూడి, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** ఇది మంచి ప్రభుత్వం -100 రోజుల ఎన్ డీ ఏ పాలన -100 అభివృద్ధి సంక్షేమాలు కార్యక్రమంలో భాగంగా;శనివారం మండలంలోని తాడిపూడి గ్రామంలో నామా కొండబాబు యూత్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి నారా చంద్రబాబు నాయుడు వంద రోజుల పరిపాలన లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించే కార్యక్రమం చేపట్టడం జరిగింది.; ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది; పాల్గొన్నారు.

# వంద రోజుల్లో రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ

## ఇంటింట ప్రచారం చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తోందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతాల గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న" ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో నాయకులు మరియు అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే రాజగోపాల్ 100 రోజుల్లో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల నివేదికను ప్రజలకు అందించారు. అనంతరం జరిగిన సభలో గ్రామస్తులు గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా పెనుగంచిప్రోలు నుండి ముచ్చింతాల కి కరకట్ట నిర్మించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యేతాతయ్య డ్రైనేజీలు నిర్మిస్తామని అదేవిధంగా కరకట్ట నిర్మాణానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులకు,గ్రామ ప్రజలకు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిందని, గత 5 ఏళ్లలో కనిపించని మార్పు ఈ వంద రోజుల్లో కనిపిస్తోందన్నారు. మంచి ప్రభుత్వం అంటే ప్రజలు ప్రశాంతంగా జీవించడం అని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతివర్గానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తన తొలి 5 సంతకాలను ఐదు ముఖ్యమైన అంశాలపై పెట్టారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తొలి సంతకాన్ని మెగా డీఎస్సీపై పెట్టి 16,437 ఉపాధ్యాయ నియామకాలకు పచ్చ జెండా ఊపారన్నారు. గతంలో ఉన్న 3 వేల పింఛనును వృద్ధులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారేనని కొనియాడారు. ప్రతి నెలా 1వ తేదీనే పింఛను అందిస్తూ వారిని ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలో నాయకులను భాగస్వాములను చేయడం వల్ల స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు మార్గం దొరుకుతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి ప్రజలకు మేలు చేశారని అన్నారు. గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను మూసేస్తే.. మన చంద్రబాబు గారు ఒకేసారి 100 అన్నా క్యాంటీన్లను రీఓపెన్ చేసి 5 రూపాయలకే పేదలకుకడుపునిండా అన్నం పెడుతున్నారని ఎమ్మెల్యే తాతయ్య అన్నారు. విజయవాడ వరదల నేపథ్యంలో సీఎం ఎంత కష్టపడ్డారో అందరికీ తెలుసునన్నారు, ఎక్కడా విశ్రాంతి అన్నది లేకుండా పనిచేశారని ఎమ్మెల్యే తాతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమీ నాయకులు మరియు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. పోషణ అభియాన్ పోషణ మాసో త్సవాల్లో భాగంగా సీమంత వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పోషణ అభియాన్ పోషణ మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని నకాస్ బజారులో ఐసిడిఎస్ , సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భిణీలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. రాజగోపాల్ మాట్లాడుతూ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తహీనత పౌష్టికాహార లోపాన్ని నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ భార్గవి గర్భిణీలకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కౌన్సిల్ సభ్యులు కర్ల శాంతకుమారి సుందరమ్మలు ప్రసంగించారు.ప్రముఖులు గోగుల సీతారాములు ఐసిడిఎస్ సూపర్వైజర్లు బీబీజాన్ శారద సువర్ణ ఏఎన్ఎం ఝాన్సీ మహిళా సంరక్షణ కార్యదర్శి నిర్మల అంగన్వాడి కార్యకర్తలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నడవపల్లి పంచాయితీ సెక్రెటరీ రమణకి ఘన సన్మానం



**కాట్రేనికోన, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** కాట్రేనికోన మండలం నడవపల్లి గ్రామ పంచాయతీ లో పనిచేసిన కార్యదర్శి విత్తనాల వెంకట రమణ పదోన్నతి పై బదిలీ అయిన సందర్భాన్ని పురస్కరించుకొని అయన ను నడవపల్లి పంచాయతీ సర్పంచ్ దొమ్మేటి పల్లవి వెంకట్రావు, టీడీపీ, జనసేన నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమం లో పంచాయతీ సర్పంచ్ పల్లవి వెంకట్రావు, ప్రస్తుత కార్యదర్శి అమలాపురపు సురేష్, వార్డు నెంబర్ బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, గ్రామ కమిటీ గొవ్వాల సత్తిబాబు సాయి సత్తిబాబు, పాకలపాటి చిరంజీవి రాజు పిటి వర్మ మట్టపర్తి సాయి గుత్తుల సూరిబాబు, పేమ్మడి ప్రసాద్ గ్రామ కమిటీ మెంబర్లు మరియు జనసేన, మొటేపల్లి నాని వీర మహిళ గిడ్డి రత్న శ్రీ సచివాలయం సిబ్బంది పంచాయితీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాపవరంలో ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం



**తాళ్లపూడి, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** ఇది మంచి ప్రభుత్వం -100 రోజుల ఎన్.డీ.ఏ పాలన -100 అభివృద్ధి సంక్షేమాలు కార్యక్రమం లో భాగంగా కాపవరం గ్రామంలో 100 రోజుల ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాలు వివరిస్తూ; ఎన్డీఏ కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది చేస్తున్న డోర్ టు డోర్ అభివృద్ధి వివరాలతో కూడిన కరపత్రం మరియు ఇంటిఇంటికి స్టికర్ వేస్తున్న కార్యక్రమంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, టిడిపి సీనియర్ నాయకులు కొక్కిరిపాటి రాజు, చౌటుపల్లి సూర్యనారాయణ, చౌటుపల్లి రాము, మింటిమి పవన్, బిజెపి నాయకులు బాబ్జి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జే కొత్తూరులో ప్రజల మధ్య ప్రభుత్వం 100 రోజుల పండుగ

## వందరోజుల పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారు



**జగ్గంపేట, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** మండలం ,జె.కొత్తూరు గ్రామంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారి పిలుపుమేరకు కుటమి ప్రభుత్వం వంద రోజులు పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా ప్రజల యొక్క సమస్యలు తెలుసుకునేందుకు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలుఅడిగి తెలుసు కుంటున్నారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి అధ్యక్షులు చింతల కన్నారావు, యూనిట్ ఇంచార్జ్ కేసిరెడ్డి శ్రీను మాట్లాడుతూఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రాష్ట్ర ఆర్థిక సంక్షోభంలోనూ ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నేడు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ప్రజలు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో జీవనం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాకుండా సాధ్యం కానివి కూడా అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్లు వారి ఇంటి వద్దనే ప్రతినెల ఒకటో తేదీన 100% పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఉదయం 5-30 గంటలకంతా పెన్షన్ పంపిణీ దారులు క్షేత్రస్థాయిలో ఉండి 6 గంటలకు పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు ఇవ్వడంతో అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. గతంలో వాలంటీర్లకు నెలకు 5000 జీతం ఇచ్చి వారిని ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకుని వారికి అన్యాయం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న కోట్లాదిమంది రైతులు ఉరి వేసుకునే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. పోలవరం డ్యాం పూర్తయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు పుష్కలంగా నీరు అందే అవకాశం ఉందన్నారు. అనంతరం నాయకులు ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మాజీ వైస్ ఎంపీపీ చల్లా రామ్మూర్తి, గ్రామ టిడిపి అధ్యక్షులు చింతల కన్నారావు, యూనిట్ ఇంచార్జ్ కేసిరెడ్డి శ్రీను, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి, ఉప సర్పంచ్ సైనం శ్రీను, అడపా తాతాజీ, గంట ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితుల క్షేత్రాల రీసర్వే నిర్వహించి అర్హులకు న్యాయం చేస్తాం

- మండల వ్యవసాయాధికారి కె.రాంబాబు



**పోలవరం, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** ముంపు బాధితుల వంటపొలాలు క్షేత్రస్థాలు ఎలో రీసర్వే నిర్వహించి అర్హులకు తగు న్యాయం చేస్తామని మండల వ్యవసాయాధికారి కె. రాంబాబు, రైతులకు హామీ ఇచ్చారు. ఇటీవల వర్షాలు వరదలు కొండవాగుల దాటికి ముంపుకు గురై నష్టపోయిన వంటపొలాల రైతులు శనివారం తహశీల్దారు కార్యాలయం ఆవరణలో వ్యవసాయాధికారికి తమ సమస్యలు వివరించారు. తమ పక్కపొలాల రైతుల పేర్లు నష్టపరిహారం జాబితాలో ఉంచి తమ పేర్లు పెట్టకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రీసర్వే రైతుల సమక్షంలో జరిపి న్యాయం చేయాలని కోరారు. వ్యవసాయాధికారి రాంబాబు మాట్లాడుతూ సోమవారం భాదిత రైతులు తమ పాస్బుక్ లతో తహశీల్దారు కార్యాలయం వద్దకు వస్తే నూతన సర్వే బృందాలతో సర్వే జరిపించి అర్హులైన వారిని జాబితాలో చేరుస్తామన్నారు. ఈ సందర్భంగా రైతులు సర్వే సందర్భంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది కూడా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మిరియాల అంజి, నవుడు కనకారావు, కరిబండి సూర్యచక్రం, నల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడిని వరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



**పోలవరం, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** పోలవరం మండలం, కమ్మర గూడెం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గోక చిట్టి రాజు కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణంతో స్వర్గస్తులయ్యారు. చనిపోయిన విషయం తెలుసుకుని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పోల వరం గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారు. అనంతరం చిట్టి రాజు చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మీకుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు మండల ప్రెసిడెంట్ బుగ్గ. మురళీకృష్ణ, పోలవరం సొసైటీ ప్రెసిడెంట్ బి. అప్పారావు, గూ టాల సొసైటీ ప్రెసిడెంట్ సుంకర. అంజిబాబు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కో రసక.శ్రీను, సుంకర. కొండబాబు, పొడుం.శ్యామ్, గణేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 100 రోజులు ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే లడ్డు వివాదం







## మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

**రావులపాలెం, సెప్టెంబర్ 21, (మనం ప్రతినిధి) :** చంద్రబాబు రాజకీయం కోసం ఎంతకన్నా దిగజారతారని, ఆ దిగజారుడుతనం ఈరోజు కలియుగదైవం, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి లడ్డు ప్రసాదాన్ని కూడా వదలలేదని కొత్తపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. 40 ఏళ్ల అనుభవం ఉన్న శాడిస్ట్ చంద్రబాబు ముఖ్యమంత్రి గా యన్డిఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలో ఘోర వైఫల్యం చెందిందని, సూపర్ సిక్స్ అంటూ ఎన్నికలలో చేసిన వాగ్దానాలను ఆటకెక్కించడం జరిగిందని, ఇటీవల విజయవాడ కృష్ణా నది, బుడమేరు వరదలను ఎదుర్కోలేక, ముందస్తు నివారణ, పునరావాస కల్పనలో ప్రభుత్వ వైఫల్యం చెందిందని ప్రజలు అంతా గమనిస్తున్నారని, గొప్పగా చెప్పుకొనే అమరావతి మునగడం, ప్రపంచ బ్యాంకు అమరావతి రాజధాని నిర్మాణానికి సానుకూలంగా లేకపోవడం, అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే రూ.40 వేల కోట్ల అప్పు, విద్యార్థులు, మహిళల పట్ల జరుగుతున్న అకృత్యాలు తదితర విషయాల నుండి ప్రజల దృష్టి మరల్చడానికి చంద్రబాబు సృష్టించిన అబద్ధమే తిరుపతి లడ్డులో జంతు సంబంధిత నెయ్యి కలిపారనే వివాదం అని, తిరుమల తిరుపతి దేవస్థానంలో బలమైన వ్యవస్థ, అంచలంచల భద్రత ఎప్పటి నుంచో సాంప్రదాయ బద్ధంగా ఉందని, టీటీడీ అధికారి అక్కడకు వచ్చే నెయ్యి నిశితంగా పరిశీలించి, ముగ్గురు అధికారుల బృందంతో పరీక్షలు చేసి సంతృప్తి చెందిన అనంతరం మాత్రమే తీసుకుంటారని, గత టిడిపి ప్రభుత్వంలో 14 సార్లు రిజెక్ట్ చేస్తే, గడచిన వైసిపి పాలనలో 18 సార్లు రిజెక్ట్ చేసి వెనక్కి తిరిగి పంపారని, మొన్న జూలై 12 వ తేదీన వచ్చిన నెయ్యి కంటైనర్ 17 న మీరు గుర్తిస్తే పరీక్షలు జరిపడానికి ల్యాబ్ కి పంపిస్తే జూలై 24 న ఆ రిపోర్ట్ వచ్చిందని, రిపోర్టు ప్రకారం తప్పు జరిగిందని భావిస్తే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సుమారు రెండు నెలల పాటు కాలయాపన ఎందుకు చేశారని, సంబంధిత అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని చిర్ల అన్నారు. ఇది కేవలం ప్రజల దృష్టి మరల్చడానికే కానీ వాస్తవం కాదన్నారు. వైయస్సార్ పార్టీ మీద, జగన్మోహన్ రెడ్డి మీద దుష్ప్రచారం చేయాలని ఉద్దేశంతోటే సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని రాజకీయంగా వాడుకుంటున్నారని, ముంబయి సినీనటి మీద ఉన్న శ్రద్ధ తిరుమల స్వామి వారి మీద లేదని, దీని మీద సిట్టింగ్ జడ్జితో గాని, కోర్టు నియమించిన కమిటీతో కానీ సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు నిగ్గు తేల్చాలని, తప్పు జరిగితే కఠినంగా శిక్షించాలి, జరగకపోతే తప్పుడు ప్రచారం చేస్తు హిందువుల మనోభావాలు దెబ్బతీసిన వారిని శిక్షించాలని చిర్ల డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వెన్నుపోటు చంద్రబాబు మాయలో పడ్డారని, ఆయన చంద్రబాబు అభిమానిగా ప్రతి తప్పును సమర్థిస్తూ ముందుకు సాగుతున్నారు. కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు మాని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి, విశాఖ ఉక్కు ప్రయివేట్ పరం కాకుండా చూడండి, ప్రజల సొమ్ము ప్రజలకు ఖర్చు చేయండి, ఆర్థిక పరిస్థితి గురించి మొసలి కన్నీరు కారుస్తూ దోచుకొనే కార్యక్రమం ఆపండని జగ్గిరెడ్డి అన్నారు.

# గర్భిణి ప్రాణాలు కాపాడిన కామినేని ఆసుపత్రి వైద్యులు




**గాంధీనగర్, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** 35 వారాల గర్భంతో పాటు అనేక సమస్యలతో బాధపడుతున్న గర్భిణికి శస్త్రచికిత్స విజయవంతం చేసి ప్రాణాలు కాపాడిన పోరంకికి చెందిన కామినేని ఆసుపత్రి వైద్యులు ఈ సందర్భముగా. ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం.. కామినేని ఆసుపత్రిలో చేరడానికి ముందే రోగి గర్భంలో ఉన్న శిశువు మరణించినట్లు తెలిసింది. దీంతో పేషెంట్ ప్రాణాలు కాపాడటం డాక్టర్లకు సవాల్ గా మారింది. ఇవే కాక రోగికి హార్ట్ రేట్ తక్కువగా ఉండటం, ఊపిరితిత్తుల్లో నీరు చేరటం, కిడ్నీ, లివర్ కూడా సరిగ్గా పనిచేయకపోవడం, 4 గంటలపాటు తరచుగా మూర్ఛ రావడం వంటి సమస్యలు రోగిలో ఉండటం డాక్టర్లు గమనించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న గర్భిణికి ముందుగా నార్మల్ డెలివరీ చేసి పిండాన్ని బయటకు తీయాలని వైద్యబృందం నిర్ణయించుకుంది. డెలివరీ అనంతరం ఆమెను వెంటిలేటర్ పై ఉంచి ఇతర వైద్య బృందం సాయంతో ప్రాణాలు రక్షించారు. "రోగిని వారం రోజుల పాటు ఐసీయూ వార్డులో ఉంచి ప్రాణాలు కాపాడాం. గర్భాశయంలో శిశువు ముందుగానే మరణించి నట్లు మాకు తెలిసింది. దీంతోపాటు రోగి మూత్రపిండాలకు గాయం అయింది. ఊపిరితిత్తుల్లో నీరు చేరింది. కాలేయ సమస్యలు కూడా ఉన్నట్లు తెలిసింది. దీంతో నార్మల్ డెలివరీ చేసి పిండాన్ని బయటకు తీశాం. అనంతరం ఆమెను వెంటిలేటర్ పై ఉంచి వైద్య బృందం పర్యవేక్షణలో సరైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడాం. ఫలితంగా రోగి కోలుకొని ఆరోగ్యమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యింది."

**డాక్టర్ శాంతిప్రియ, గైనకాలజిస్ట్, కామినేని ఆసుపత్రి :** సరైన సమయంలో వైద్య సాయం అందిస్తూ, నిపుణుల పర్యవేక్షణలో ఉంచితేనే ఇలాంటి క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతం చేయొచ్చని కామినేని ఆసుపత్రి వైద్యురాలు, డాక్టర్ శాంతిప్రియ (గైనకాలజిస్ట్) మరియు ఐసీయూ డాక్టర్లు పేర్కొన్నారు.

ఇలాంటి అనేక క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగుల ప్రాణాలను కామినేని ఆసుపత్రి రక్షించిందని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చేరిన తమ కూతురు ప్రాణాలు రక్షించి, డబ్బులు లేకపోయినా ఉచితంగా వైద్యసాయం చేసి డాక్టర్లు గొప్ప మనసు చాటుకున్నారని రోగి తండ్రి పేర్కొన్నారు.

# మన ఇల్లు - మన గౌరవం పేరుతో గృహ నిర్మాణాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం..

- జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి
- ఈ నెల 28న అన్ని గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు..
- గృహ నిర్మాణా పనులలో ఉపాధి హామీ పథకం క్రింద 90 రోజులు పని దినాలు కల్పన... - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, సెప్టెంబర్ 21, మనం బ్యూరో :** జిల్లాలో మంజూరైన గృహలన్నిటినీ లక్ష్యాల మేరకు పూర్తి చేయడానికి మన ఇల్లు - మన గౌరవం పేరుతో ప్రత్యేక గృహ నిర్మాణ అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మన ఇల్లు - మన గౌరవం అవగాహన కార్యక్రమంపై హౌసింగ్ ఇంజనీర్లు, ఎం.పి.డి.ఓ లు, మండల స్పెషల్ ఆఫీసర్స్, మున్సిపల్ కమిషనర్స్, ఈ.ఓ.పి.ఆర్.డి లు తదితరులతో వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 28 న అన్ని గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో రూఫ్ లెవెల్ వరకు వచ్చిన 3,242 వేల గృహాలను అక్టోబర్ 24 నాటికి, అలాగే బేస్మెంట్ లెవెల్ లో వున్న 5,512 గృహాలను 2025 మార్చి 25 నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. మార్చి 25 తరువాత పీఎంఏవై 1.0 హౌసింగ్ కు నిధులు మంజూరు కావని, అనంతరం పీఎంఏవై 2.0 హౌసింగ్ ప్రోగ్రామ్ ప్రారంభమవుతుందన్నారు. గృహ నిర్మాణా పనులలో ఉపాధి హామీ పథకం క్రింద 90 రోజులు పని దినాలు కల్పనలో 50 రోజులు బేస్ మెంట్ లెవెల్ కు, 40 రోజులు రూఫ్ లెవెల్ కు కేటాయించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటీలలో లబ్ది దారులను వారికి మంజూరు చేసిన గృహాల వద్దకు సెప్టెంబర్ 28న తీసుకు వెళ్లి చూపించి, నిర్మించుకోడానికి అవగాహన కలిగించాలని తెలిపారు. హౌసింగ్ పరిధిలో పేదలకు ఇల్లు కట్టించడంపై అధికారులు నూరు శాతం ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి స్టేజీలో వార్డ్ అమినిటీ సెక్రటరీ లబ్ధిదారులకు అవగాహన కల్పించడం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని, ఎంపీడీవోలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సహకారం అందించాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించాలని, లబ్ధిదారులతో మాట్లాడాలని ఇళ్లతోపాటు మరుగుదొడ్లను కూడా గ్రౌండ్ చేసి నిర్మాణం చేపట్టాలన్నారు. పీఎంఏవై అర్బన్, పీఎంఏవై గ్రామీణ్ లో భాగంగా మొదలుకాని ఇళ్ల నిర్మాణాలను వెంటనే మొదలు పెట్టాలని, సంబంధిత నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారి మండల ప్రత్యేక అధికారులు, హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించాలని, నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలన్నారు. మున్సిపాలిటిలకు కూడా ప్రత్యేకాధికారులను నియమించడం జరుగుతుందని, అదే విధంగా మండల ప్రత్యేకాధికారులు మండల బృందాలతో సమావేశం ఏర్పాటు చేసి నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా చూడాలని సూచించారు. నిధుల కొరత లేదని వేగంగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం అమలులో ఎలాంటి సందేహాలున్నా హౌసింగ్ పి.డి. ని సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి బి.పిచ్చయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముంపునష్టం నమోదుకు మరో అవకాశం

- రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా
- సచివాలయాల్లో నష్ట గణన జాబితాల ప్రదర్శన
- ఆది, సోమవారాల్లో రెండో అవకాశం - నష్టం, కష్టం కలిగిన ఏ ఒక్కరూ మిగిలిపోకూడదని ప్రభుత్వ నిర్ణయం



**విజయవాడ సెప్టెంబర్ 21 మనం ప్రతినిధి :** విజయవాడకు సంబంధించి 179 సచివాలయాల పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్ట గణన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని, అయితే నష్టపడిన ఏ ఒక్కరూ మిగిలిపోకూడదనే ఉద్దేశంతో వివరాల నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం సచివాలయాల్లో ఎన్యుమరేషన్ జాబితాలను ప్రదర్శించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా మిగిలిపోతే ఆయా సచివాలయాలను, ప్రత్యేక అధికారులను సంప్రదించి ఎన్యూమరేషన్ చేయించుకోవాలని సూచించారు. ఆది, సోమవారాల్లో సచివాలయాల పరిధిలోనే వార్డు ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక ఐఏఎస్ అధికారులు కూడా తుది దశ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. నష్టం, కష్టం కలిగిన ఏ ఒక్కరూ ఎన్యుమరేట్ కాకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశం తోనే ప్రభుత్వం ఈ అవకాశం కల్పించినట్లు సిసోడియా తెలిపారు. సోమవారం సాయంత్రం నాటికి తుది జాబితాలను రూపొందించి పంపించాలని ఇప్పటికే ఆయా వార్డుల ప్రత్యేక అధికారులను ఆదేశించినట్లు వివరించారు. ఈనెల 25వ తేదీన బాధితులకు పరిహారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సిపిఎం జాతీయ కార్యదర్శి, సీతారాం ఏచూరి నరసాపురం మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్‌లకు నివాళులర్పించిన పోలవరం సిపిఎం మండల కమిటీ






**పోలవరం, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** సిపిఎం కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మరణానికి నరసాపురం మాజీ ఎమ్మెల్యే ఆర్ ఎస్ లకు పోలవరం మండల కమిటీ నివాళులర్పించింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గుడెల్లి వెంకట్రావు, తెల్లం రామకృష్ణ, సభ్యులు మండలం కమిటీ పత్రికను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలబడిన నాయకులు సీతారాం ఏచూరి, ఆర్ఎస్ లు అని అన్నారు బ్రతికినంత కాలం ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడిన నాయకులు సీతారాం ఏచూరి ఏజెన్సీ ప్రాంత పక్షాన నిరంతరం పనిచేసిన వ్యక్తి ఆర్ఎస్ అని కొని ఆడారు ఇద్దరు నాయకుల మృతి పార్టీకి తీవ్ర నష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తమ బాలరాజు భూచంద్రావు మడివి చలపతి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లీబిడ్డల ఆరోగ్యానికి పౌష్టికాహారం కీలకం

- లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి






- 200 మంది గర్భిణీలకు పోషక కిట్లు పంపిణీ
- మహిళలకు ఉచితంగా రక్త పరీక్షలు

**గాంధీనగర్ సెప్టెంబర్ 21 మనం న్యూస్):** తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి అన్నారు. లీ ఫార్మా లిమిటెడ్ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా, శనివారం నాడు ముంగివానివలస, తోనం గ్రామ పంచాయతీ, సాలూరులోని అంగన్వాడీ కేంద్రాల్లోని 200ల మందికి పైగా చంటిబిడ్డల తల్లులకు, గర్భిణీలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి నాబార్డ్ డీడీఎం ఎస్.దినేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లీలారాణి మాట్లాడుతూ తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. పోషక కిట్లను అందించడంతో పాటు, మహిళలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని వివరించారు. పోషకాహారం పట్ల అవగాహన సదస్సు నిర్వహించి, నిపుణులచే సూచనలను అందించామని తెలిపారు. దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సహకారంతో, కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు పోషణ మాఘ్ 2024 సందర్భంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు లీలారాణి పేర్కొన్నారు.

# స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం ద్వారా ప్రజలకు పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ

- ప్రధాన మంత్రి ఆదేశాలు మేరకు ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో



**మైలవరం, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** భారత ప్రభుత్వ యువజన సర్వీసులు క్రీడలు శాఖ వారి ఆదేశాల మేరకు స్థానిక . లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ సంయుక్తంగా ప్రధాన మంత్రి ఆదేశాలు మేరకు స్థానిక మైలవరం గ్రామంలో "స్వచ్ఛత హీ సేవ" అనే నినాదంతో విద్యార్థినీ విద్యార్థులు చేపట్టిన ర్యాలీని కళాశాల ప్రిన్సిపల్. ఇళ్ళ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి ఒక్క వ్యక్తి వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పరిసరాల పరిశుభ్రతతో ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా నివసిస్తారని, దానివల్ల సమాజం తద్వారా రాష్ట్రం, దేశం మార్గంగా ఉంటుందని దేశ అభివృద్ధికి ప్రజల ఆరోగ్యానికి అబినవ భావ సంబంధం ఉందని, కావున ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ . వి. ఫణి కుమార్ యూత్ రెడ్ క్రాస్ మేజర్ మన్నే స్వామి, వైస్ ప్రిన్సిపాల్ పి రంగారావు, అధ్యాపకులు. కరిముల్లా, శ్రీనివాసరావు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.